జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, జూలై 3, 2026 పేజీలు : 5





## బాలికా విద్యకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం

నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



### జీవోలు ఒకవైపు... జిత్తులమారి

# ఎత్తుగడలు మరోవైపు




- "రూరల్ పోస్టు... అర్బన్ రాజ్యం!"
- ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ వ్యవహారంపై విచారణ ముమ్మరం...
- విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారిన ""ఒక పోస్టు -- రెండు అధికారాలు""!!

**మహబూబ్‌నగర్, జూలై 2 (ప్రజా జ్యోతి బ్యూరో):** "కంచేనే చేను మేస్తే... పంటను కాపాడేది ఎవరు.?" అనే సామెత ప్రస్తుతం మహబూబ్‌నగర్ విద్యాశాఖలో వినిపిస్తోందని ఉపాధ్యాయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. మండల విద్యాశాఖాధికారి (ఎం.ఈ.ఓ) ఆంగోత్ లక్ష్మణ్ సింగ్‌పై వరుస ఆరోపణలు, వాటిపై హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు (ఆర్.జే.డి) అధికారిక విచారణకు ఆదేశాలు జారీ చేయడం జిల్లాలో తీవ్ర చర్చకు దారితీసింది. పలు దినపత్రికలలో ప్రచురితమైన "అర్బన్ విద్యాశాఖ అధికారి అవినీతి బాగోతం" ఆదరంగా వెలువడిన కథనాల ఆధారంగా ఆర్ జె డి కార్యలయం అధికారులు లక్ష్మణ్ సింగ్ పై విచారణకు ఆదేశించగా, జిల్లా విద్యాశాఖాధికారి ఇద్దరు అధికారులతో విచారణ కమిటీని నియమించినట్లు సమాచారం. ఆ కమిటీ నివేదిక కోసం ఇప్పుడు విద్యాశాఖ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

**లేని పోస్టు... ఉన్న అధికారం.?**

విద్యాశాఖ నిబంధనల ప్రకారం కొత్త ప్రభుత్వ పోస్టు సృష్టించాలంటే ప్రభుత్వ ఉత్తర్వులు (జీ ఓ), ఆర్థిక శాఖ అనుమతి, పరిపాలనా ఆమోదం అవసరం. అయినప్పటికీ మహబూబ్‌నగర్ అర్బన్ పరిధిలో

### కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో

## ప్రజా పాలనకు కొత్త దిశ

- నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి
- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- కల్వకుర్తిలో ఘనంగా ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర ముగింపు



### ప్రజలకు మరింత చేరువ కానున్న

## న్యాయ సేవలు

దేవరకద్రలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం ప్రారంభం..



## -జీవోలు ఒకవైపు... జిత్తులమారి

# ఎత్తుగడలు మరోవైపు

అధికారికంగా లేని బాధ్యతలను లక్ష్మణ్ సింగ్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "పోస్టు లేదు... కానీ పవర్ ఉంది" అనే కొత్త పరిపాలనా సిద్ధాంతానికి ఇదే నిదర్శనమా ? అని ఉద్యోగులు వ్యంగ్యంగా ప్రశ్నిస్తున్నారు.

రూరల్ జీతం... అర్బన్ విధులు.?

ప్రభుత్వ సేవా నియమావళి ప్రకారం ఉద్యోగి తనకు కేటాయించిన విధులనే నిర్వర్తించాలి. అయితే రూరల్ మండలానికి చెందిన అధికారిగా ఉండి, ఎంపిడిఓ కార్యాలయం నుంచి నెల నెలా జీతం తీసుకుంటూ అర్బన్ పరిధిలో అధికారాలు చలాయిస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు విచారణలో ప్రధాన అంశంగా మారనున్నాయని తెలుస్తోంది.

కార్పొరేట్ స్కూళ్లకు కొమ్ముకాస్తున్నారా.?

కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల నుంచి నెలనెలా భారీ మొత్తాల్లో మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉపాధ్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ ఆరోపణలు నిజమైతే అవి కేవలం శాఖాపరమైన తప్పిదాలే కాకుండా, అవినీతి నిరోధక చట్టాల పరిధిలో కూడా పరిశీలించాల్సిన అంశాలుగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా ఇంకా నిర్ధారించబడలేదు.

ప్రభుత్వ పాఠశాలలు అనాథలా.?

మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన అధికారి సమయం ఎక్కువగా ఇతర వ్యవహారాలకే కేటాయిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేలాది మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పర్యవేక్షణ, తనిఖీలు, మౌలిక వసతులు ఎవరి బాధ్యత అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

"జీవోలు ఒకవైపు... జిత్తులమారి ఎత్తుగడలు మరోవైపు"

తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ ఎడ్యుకేషన్ సర్వీస్ నిబంధనలు, ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి (కండక్ట్ రూల్స్), ఆర్థిక నియమాలు, పరిపాలనా ఉత్తర్వులు అన్నీ ఒకవైపు ఉంటే... "నేను అనుకుంటే చాలు" అన్నట్టుగా వ్యవహరించడం పరిపాలనా వ్యవస్థకు మంచిది కాదని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి.

విచారణే అసలు పరీక్ష!

ఆర్ జె డి ఆదేశాల మేరకు జరుగుతున్న విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావాలని ఉపాధ్యాయులు, ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు అవాస్తవమైతే వాటిని అధికారికంగా ఖండించాలి. నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "నిప్పు లేనిదే పొగ రాదు" అంటారు... కానీ పొగ కనిపిస్తే నిప్పు ఉందో లేదో తేల్చేది సమగ్రమైన విచారణనే. ఇప్పుడు అందరి చూపు ఆ నివేదికపైనే ఉంది.

## ప్రజలకు మరింత చేరువ కానున్న న్యాయ సేవలు

మహబూబ్‌నగర్, జూలై 2 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి- కమ్- జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానం భవనాన్ని తెలంగాణ హైకోర్టు మహబూబ్‌నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి న్యాయమూర్తి ఎన్.వి. శ్రావణ్ కుమార్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవితో కలిసి గురువారం హైదరాబాద్ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

స్థానికంగా జిల్లా ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి ఎం. ప్రేమలత, దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి న్యాయస్థానం భవనాన్ని ప్రారంభించారు. ఈ నూతన న్యాయస్థానం ప్రారంభంతో దేవరకద్ర మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కానున్నాయి. కేసుల విచారణ వేగవంతం కావడంతో పాటు ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన న్యాయ సేవలుఅందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ దరావత్ జానకి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఇందిర, ఇతర న్యాయాధికారులు, అధికారులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

**నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

కల్వకుర్తి జూలై 2 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను సూచించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి,పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. డయల్ 112 ద్వారా వచ్చే కాల్స్ పై త్వరితగతిన స్పందిస్తూ, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని బ్లూ కోర్ట్ సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది కనబరిచిన క్రమశిక్షణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు వ్యవస్థ మరింత బలోపేతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డి.ఎస్.పి, సీఐ,ఎస్ఐ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# బాలికా విద్యకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం

**నారాయణపేట ప్రతినిధి జూలై 02 (ప్రజా జ్యోతి)**

బాలికా విద్యను ప్రోత్సహిస్తున్న గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వీ ఐ పీ) చేస్తున్న కృషి అభినందనీయం అని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. ఆడపిల్లల ఉన్నత చదువుల కోసం గత 7 సంవత్సరాలుగా ఆర్థిక సాయం అందించడంతో పాటు ప్యాకేజీ రూపంలో చేయూత ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో గురువారం పాలమూరు కు చెందిన గ్రామీణ భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో బాలికా విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో జిల్లాలోని తెలుగు మాధ్యమ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు ప్రోత్సాహక బహుమతులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించి, బాలికా విద్యను ముందుకు సాగించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మాత్రమే పని చేస్తే సరిపోదని, బాలికా విద్య కు అందరూ తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాలమూరు జిల్లాలో బాల్య వివాహాలు అధికంగా జరుగుతుండగా అందులో ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో వాటి సంఖ్య ఎక్కువగా ఉందని ఇటీవలే సర్వే లో వెల్లడైందని, బాల్య వివాహాల నిర్మూలనకు బాలికా విద్యనే ముఖ్యం అని ఆమె పేర్కొన్నారు. ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివి ఆర్థిక స్వాతంత్రం సాధించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో బాలికలదే పై చేయి కావడం సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిరంతర కృషి వల్లే ఇది సాధ్యం అయిందని ఆమె చెప్పారు. ఆడపిల్లలు తలచుకుంటే సాధించనిది అంటూ ఏదీ లేదని, లక్ష్య సాధనకు నిరంతర కృషి చేస్తూ ఇష్టపడి చదవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నారాయణ పేట జిల్లా లో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ చేస్తున్న ఈ గొప్ప కార్యానికి జిల్లా తరపున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలల బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా రూ. 5 వేల నగదుతో పాటు వచ్చే ఐదేళ్ల ఉన్నత చదువు కోసం 20 వేల బ్యాంకు డిపాజిట్ ధ్రువ పత్రం అందజేశారు. తల్లితండ్రులకు నూతన వస్త్రాలు, సర్పంచులు, పాఠశాలల హెచ్ ఎం లకు నేరేడు మొక్కలను ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ భాగస్వామ్య సంస్థ అధ్యక్షుడు, మాజీ ఐ ఏ ఎస్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి నాగేందర్ స్వామి, జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఎస్. బీ. ఐ. హెడ్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా పాలనకు కొత్త దిశ

కల్వకుర్తి, జూలై 2( ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా పాలనకు కొత్త దిశ వచ్చిందని నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ మల్లురవి అన్నారు. మంగళవారం కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర ముగింపు సభ ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నిర్వహించిన ఈ సభలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేలు, మాట్లాడుతూ

జూన్ 2న ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర, మహనీయుల జ్ఞాన చైతన్య బస్సు యాత్ర ఏడు నియోజకవర్గాల పరిధిలోని 46 మండలాలు, 11 మున్సిపాలిటీలు, ప్రధాన గ్రామపంచాయతీల్లో విజయవంతంగా పర్యటించి, నెల రోజుల పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించింది. ఈ యాత్ర ముగింపు సందర్భంగా కల్వకుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజాపాలనకు కొత్త దిశ లభించిందన్నారు. పాలమూరు బిడ్డ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రైతు భరోసా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నాయని వివరించారు.

రాష్ట్ర అభివృద్ధికి సమాంతరంగా సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని నేతలు పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్‌ఫ్రంట్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరిగిందన్నారు."ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తూ తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోంది" అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు కూచుకుల రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, వంశీకృష్ణ, కార్పొరేషన్ లు సరిత, కొత్వాల్, చల్లా నరసింహారెడ్డి, శివసేనారెడ్డి, ఎపిసి సెక్రెటరీ సంపత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ లు రత్నమాల ఆనంద్ కుమార్, పత్య నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతులను మోసం చేసిన దళారులను వదిలిపెట్టం

## -ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని బిజినేపల్లి మండలంలో దళారి వ్యాపారుల చేతిలో మోసపోయిన రైతులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్.
రాజేష్ రెడ్డి ఓదార్చారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న బాధిత రైతులతో మాట్లాడిసమస్యలు అడిగి తెలుసుకొన్నారు.దళారులను అదుపులోకి తీసుకొని రైతులకు చెల్లించవలసిన 90 లక్షల రూపాయలను వారి నుండి వసూలు చేసి బాధిత రైతులకు ఇప్పించాలని బిజినపల్లి ఎస్సైకి ఆదేశించారు.ఇక్కడే కాకుండా మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు మొక్కజొన్న పంటలు పలువురు దళారులకు విక్రయించడం జరిగిందని రైతులకు చెల్లించవలసిన డబ్బులను చెల్లించకుండా పరారీలో ఉన్నారని,వెంటనే పూర్తి విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని, రైతులు ఎవరు ఇబ్బందులు పడవద్దని వారిని వదిలిపెట్టేది లేదని అన్నారు



సందర్భంగా కన్నీళ్లు పెట్టుకున్న రైతులనుద్దేశించి దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఏడుపు పరిష్కారం కాదని దళారులను అదుపులోకి తీసుకొని డబ్బులుఇప్పించేలా ప్రయత్నం చేస్తానని,దళారులను ఆశ్రయించవద్దని రైతులకు సూచించారు.

# బాల కార్మిక వ్యవస్థ పై ఉక్కు పాదం

## -జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి)**

బాల్య సంరక్షణ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-౩×× కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.జిల్లాలోని ఊరుకొండ మండల పరిధిలోని పలు ఇటుక బట్టీలను ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో ఇటుక బట్టీలలో చిన్న పిల్లలను (బాల కార్మికులను) పనుల్లో పెట్టుకున్నారా అనే కోణంలో బట్టీలయజమానులను నిలదీసి,వివరాలపై ఆరా తీసి
అక్కడ పనిచేస్తున్న కార్మికుల వివరాలను,వారి పిల్లల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని జిల్లా వ్యాప్తంగా ఈ ఆపరేషన్ ముస్కాన్-౩×× కార్యక్రమం నెల రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. చిన్నారులను బడికి పంపించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలే తప్ప,పనుల్లో పెట్టి బాల్యాన్ని



చిదిమేయకూడని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి, నిర్బంధంగా బాల కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తే చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే తక్షణమే పోలీస్ అధికారులకు,చైల్డ్ హెల్ప్‌లైన్1098 కు సమాచారం అందించాలని అన్నారు.ఈ తనిఖీలో జిల్లా ముస్కాన్ టీం సభ్యులు, సిసిఎస్ సీఐ శంకర్,ఉరుకొండ ఎస్సై రమాదేవి, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ పర్వతాలు,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

## --జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

**నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి)**

ఈ నెల 4వ,న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ సందర్శనకు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గురువారం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.శాంతిభద్రతల పరిరక్షణలో లోపాలు తలెత్తకుండా పోలీస్,ఇతర అధికారులు సమన్వయంతో పనిచేయాలని,
ఉరుకొండపేట ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న హెలిప్యాడ్ పనులను పరిశీలించారు.హెలిప్యాడ్ వద్ద రక్షణ వలయం ల్యాండింగ్ సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేస్తూ ముఖ్య మంత్రి హెలిప్యాడ్ నుండి ఆలయానికి ప్రయాణించే మార్గంలో పటిష్ట
మైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,కాన్వాయ్ కదలికలకు ఆటంకాలు లేకుండా ముందస్తుగా ట్రయల్ రన్ నిర్వహించాలన్నారు.ఆలయ ఈవో, అర్చకులతో మాట్లాడి ముఖ్యమంత్రి దర్శనం,ప్రత్యేక పూజలో ఇబ్బంది కలగకుండా, భద్రతా ప్రోటోకాల్ ప్రకారం వీఐపీ మూవ్‌మెంట్ ఉండే విధంగా



ఏర్పాట్లు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏ అధికారి లేదా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా,విధుల్లో అలసత్వం ప్రదర్శించినా శాఖాపర కఠినచర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పాయింట్లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు.
ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి,కల్వకుర్తి సి ఐ,
ఆలయ ఈవో సత్య చంద్రా రెడ్డి ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ చేత ఐఆర్సిఎస్ సభ్యత్వాన్ని పొందిన జంతు ప్రేమికురాలు కుమారి స్వప్న.



**నారాయణపేట ప్రతినిధి జులై 02 (ప్రజా జ్యోతి)**

గత 15 సంవత్సరాలుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో తల్లి పిన్నమ్మలతో కలిసి గోవులు కుక్కలు ఇతర జంతువుల యోగక్షేమాల కోసం నిరంతరం కృషి చేస్తున్న కుమారి స్వప్న భీమయ్య గారు ఈరోజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ శ్రీను గారి ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్షిప్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని నారాయణపేట జిల్లాలో బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుమారి స్వప్న మాదిరిగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ సభ్యత్వాన్ని ఐఆర్సిఎస్ లో పొంది ఇతరులను సభ్యులుగా చేర్పించి ఐఆర్సిఎస్ సభ్యత్వ కార్యక్రమం (స్పెషల్ మెంబర్షిప్ డ్రైవ్) ను విజయవంతం చేయాలని.
ఆమెను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులకు పాటు ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం లైఫ్ మెంబర్షిప్ తీసుకొని రక్తదాతలను ప్రోత్సహించే విధంగా ఐఆర్సిఎస్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది పాల్గొన్నారు.

# గూడెం సర్పంచ్ చేతుల మీదుగా గర్భిణులకు పోషకాహారం పంపిణీ

**చిన్నంబావి, జులై 2 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం గూడెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రామ ఆరోగ్య--పోషణ దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందించే గుడ్లు, పోషకాహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని ప్రతి నెల తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారులకు నిర్ణీత సమయంలో టీకాలు వేయించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.ఆశ కార్యకర్తలు యశోదాబాయి, రామచంద్రమ్మ గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, గుడ్లు, పల్లీలు, బెల్లం వంటి పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు.ఈ
కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ యాదవ్, ఉపసర్పంచ్ శోభ, అంగన్‌వాడీ టీచర్ పార్వతమ్మ, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమం అనే చిన్నారికి సర్పంచ్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించారు.



# ఈ నెల 8న, నూతన బస్టాండ్‌కు శంకుస్థాపన

నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి)

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రతిష్మాత్మకంగా నిర్మించనున్న నూతన ఆర్.టి.సి బస్టాండ్ స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నెల 8వ, తేదీన నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నన్నారని తెలిపారు.నూతన బస్టాండ్ నిర్మాణంతో జిల్లా కేంద్రంలో ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు.
ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



# స్థిరమైన జీవనోపాధులు, సురక్షిత వలసలు సమాజ స్థైర్య నిర్మాణానికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట ప్రతినిధి జులై 02 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లాలో స్థిరమైన జీవనోపాధులు, సురక్షిత వలసలు, సమాజ స్థైర్య నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎఫ్ ఏ వో, ఐ ఓ ఎం, నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంయుక్తంగా అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ-పార్ట్నర్ ట్రస్ట్ ఫండ్ సంయుక్త కార్యక్రమ మూడవ జిల్లా స్థాయి కమిటీ ( డి ఎల్ సి) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అభివృద్ధి భాగస్వాములు, కార్యక్రమ అమలును సంస్థల ప్రతినిధులు పాల్గొని, కోస్గి, గుండుమల్ మండలాల్లోని వలస కుటుంబాల సామాజిక-ఆర్థిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలు, సురక్షిత వలస సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అనుసంధానంపై కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. సమావేశంలో మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్ (ఎం ఆర్ సి ), మొబైల్ మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్ ( ఎం ఎం ఆర్ సి) ప్రవాసి హెల్ప్‌లైన్ పనితీరును కూడా సమీక్షించారు. వలస కార్మికులు వారి కుటుంబాలకు సమాచారం, మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్, సహాయ సేవలు అందిస్తున్న ఈ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. ముఖ్యంగా కార్మిక కార్డులు, ఇతర సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ సేవలకు ఒకే వేదికగా మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమం కింద సాధించిన విజయాలు వలస కుటుంబాలకు చెందిన 40 మంది మహిళలకు సమూహాల వారీగా మేకల పెంపకానికి అవసరమైన షెడ్లు, ప్రతి బృందానికి 30 మేకలు, 2 మగ మేకలను అందజేసి జీవనోపాధి అవకాశాలను కల్పించినట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. అలాగే కోస్గి, గుండుమల్ మండలాల్లో మహిళల స్వయం సహాయక సంఘాల ద్వారా పేపర్ ప్లేట్ తయారీ యూనిట్లు సహా మొత్తం ఏడు మహిళా ఆధ్వర్యంలోని సూక్ష్మ వ్యాపారాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించడం వలస, బలహీన వర్గాల కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాల కోసం ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. మొబైల్ మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్, ప్రవాసి హెల్ప్‌లైన్ ద్వారా సురక్షిత, క్రమబద్ధమైన చట్టబద్ధమైన వలసలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో నారాయణపేటలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా సంస్థ (ౡనిఆశ్రీశ్రీ ఽత్ఖుఱఅఱఅస్త్ర ×అర్ఙబ్వ) ఏర్పాటు చేయడం, యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించడం, మహిళల జీవనోపాధి అవకాశాలను విస్తరించడం, కిచెన్ గార్డెనింగ్‌ను ప్రోత్సహించడం, కోస్గి చంద్రవంచ, అప్పాయిపల్లిలో ఆర్.ఓ. తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేయడం, అలాగే గ్రామీణ సమగ్రాభివృద్ధి కోసం వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించారు.

ఎం ఎం పీ టీ ఎఫ్ సంయుక్త కార్యక్రమం కింద సాధించిన పురోగతిని అభినందించిన జిల్లా కలెక్టర్ , ఎఫ్ ఏ వో, ఐ వో ఎం, ఎన్ డబ్ల్యు డబ్ల్యు టి , వాసన్ భాగస్వాములు, జిల్లా శాఖల సమిష్టి కృషిని ఎంతో ప్రశంసించారు. ఈ కార్యక్రమం మరింత విస్తరించి, ఎక్కువ మంది వలస కుటుంబాలు స్థిరమైన జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, సురక్షిత వలస సేవలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా అన్ని శాఖలు సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నారాయణపేట స్థానిక ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండ్‌ను అభివృద్ధి చేయడం, భారీ స్థాయిలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించి, జిల్లా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశం చివరగా మహిళలు, యువత సాధికారత, స్థిరమైన జీవనోపాధి, సురక్షిత, క్రమబద్ధమైన గౌరవప్రదమైన వలసలను ప్రోత్సహిస్తూ నారాయణపేట జిల్లాలో మరింత స్థైర్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని సంకల్పించారు. అనంతరం భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్, ఎఫ్ ఏ వో నుంచి జగన్, ఐ వో ఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ట్ ఆశీర్, కోస్గి, గుండుమల్ ఎంపీవోలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం !

### -ప్రజా పాలనాలి విధ్యా రంగానికి ప్రాధాన్యత

### -ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వ రెండున్నరేళ్ల ప్రజా పాలన--ప్రగతి నివేదిక మరియు మహనీయుల జ్ఞాన చైతన్య వేదిక మహాసభ సందర్భంగా గురువారం కల్వకుర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో నిర్వహించిన సభలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తోందని రైతులు,మహిళలు,విద్యార్థులు,యువత,కార్మికులు, పేద మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తుందని,అదేవిదంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుజిల్లా కేంద్రంలో 550 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు కావడం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర

ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తూఅన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా పనిచేస్తోందని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధిఫలాలు ప్రతిఇంటికి చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజా ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలు చేసిన సంక్షేమ పథకాలు భవిష్యత్ కార్యాచరణపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు వివిధ విభాగాల చైర్మన్ లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,మండల్ అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ మండల అధ్యక్షుడుగా దాసరి చంటి మాదిగ



కొల్లాపూర్ జులై 2 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పట్టణ పరిధిలో ఉన్న ఈదమ్మ దేవత ఆలయం ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ మండల అధ్యక్షులు కార్యదర్శి నియామక సమావేశం. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నాగర్కర్నూల్ జిల్లా ఇన్చార్జి ఆడే పోగు నాగార్జున ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మదిలేటి మాదిగ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ సమక్షంలో కొల్లాపూర్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి చంటి మాదిగ ప్రధాన కార్యదర్శి సులిగిరి నాగేష్ మాదిగలను నియమించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోశాధికారి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు





అడ్డాకుల, జూలై 2 (ప్రజా జ్యోతి):

అడ్డాకుల మండలంలోని తిమ్మాయిపల్లి తండాలో గురువారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన నాలుగు తాగునీటి బోర్లను ప్రారంభించారు. అలాగే రూ. 10 లక్షల వ్యయంతో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు తండా మహిళలు మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు వారి కుటుంబాల తరఫున కొత్త బట్టలు, నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయమోహన్ రెడ్డి, మదనాపురం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట శ్రీహరి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ను సన్మానించిన ఉద్యోగుల సంఘం

నాగర్ కర్నూల్ జులై 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నూతనంగా నియమించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ను గురువారం తెలంగాణ రాష్ట్ర సెక్రటరేట్ లో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సనాతన బాలస్వామి మాట్లాడుతూ చనిపోయిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలు మరియు రిటైర్డ్ అయిన సి పి ఎస్ కుటుంబాల పరిస్థితిని తెలుపుతూ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ కు సంబంధించిన సి పి ఎస్ ఉద్యోగులకు కాంట్రిబ్యూషన్ నుండి మినహాయింపూ ఇవ్వాలని కోరారు. కలిసిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తదితరులు ఉన్నారు



## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్, జూలై 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జూలై 4న మిడ్జిల్ మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ జడ్పీ చైర్మన్ దివంగత ధ్యాస గోపాల్ రెడ్డి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాల ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి శాఖ చేపట్టాల్సిన బాధ్యతలను అధికారులకు వివరించిన అదనపు కలెక్టర్, అన్ని ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు హెలిప్యాడ్ నిర్మాణంతో పాటు సభా ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటును వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పోలీసు శాఖ అధికారులు భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు వేదిక, గ్యాలరీలు, వీఐపీ ప్రవేశ మార్గాలు, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు విగ్రహాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పంచాయతీ శాఖ అధికారులు సభా ప్రాంగణంలో ఫ్లెక్సీలు, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు గ్రీన్‌రూములు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సభా ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు సభకు వచ్చే ప్రజల కోసం తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేసి, వారిని నిర్ణీత సమయానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాసులు, ఆర్డీవో నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చిన్నంబావిలో నూతన కిరాణం ౚ జనరల్ స్టోర్ ప్రారంభించి, ధారా సింగ్

**చిన్నంబావి, జులై 2 (ప్రజా జ్యోతి)**



చిన్నంబావి మండల పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కావలి చంద్రశేఖర్ నాయుడు కిరాణా ౚ జనరల్ స్టోర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు ధారా సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్‌లో తొలి కొనుగోలు చేసిన ఆయన, అక్కడికి వచ్చిన ప్రజలకు లడ్డూలు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులను హోల్‌సేల్ ధరల్లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. స్టోర్‌లో అన్ని రకాల నిత్యావసర వస్తువులు హోల్‌సేల్, రిటైల్ ధరలకు లభిస్తాయని గోపి నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, కొల్లాపూర్ వాల్మీకి సంఘం తాలూకా నాయకుడు రాజ్‌కుమార్, సుధాకర్ నాయుడు, సాయి ప్రణీత్ గౌడ్, డాగోజి రావు, గోవిందు, రంగస్వామి, ఎస్. శ్రీనివాసులు, ఎం.డి. అమీర్ మియా, సుధాకర్, బాల వెంకట్ కృష్ణతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులు, కళాకారులు, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### :మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, జూలై 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**

తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు, జర్నలిస్టులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ నానో టీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఇంచార్జి మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ నానో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించిన శాంతియుత ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, కళాకారులు, జర్నలిస్టులకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవ పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి పలు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఆ హామీల అమలులో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం విచారకరమన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. అలాంటి శాంతియుత కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం, మహిళా నాయకురాలితో వ్యవహరించిన తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయడంతో పాటు, ఉప్పల్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు.



## ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి బీఎల్ఓలకు అందజేయాలి

**-ఫారం సమర్పించని వారి పేర్లు కొత్త ఓటరు జాబితాలో ఉండకపోవచ్చు**

**-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం అవసరం**

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి)**



భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)కార్యక్రమాన్ని పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు,బూత్ స్థాయి ప్రతినిధులు, బూత్‌లెవల్ అధికారులు(బీఎల్ఓలు)ప్రజలు సమన్వయంతో పనిచేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ,సేకరణ,ముసాయిదా ఓటరు జాబితా తయారీ తదితర అంశాలపై సమగ్రంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతోచర్చించి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు ఉండి గత ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న వారైనా,ప్రస్తుతం ఓటర్లుగా కొనసాగుతున్న వారైనా, బీఎల్ఓలు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి తిరిగి ఇవ్వాలని ఈ ప్రక్రియలో తిరిగి ఇవ్వకుంటే కొత్తగా రూపొందించే ఓటరు జాబితాలో వారి పేరు నమోదు కాకపోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్,కొల్లాపూర్,అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 880 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,వాటి పరిధిలో 7,31,632 మంది ఓటర్లు నమోదై ఉన్నారని,ఇప్పటి వరకు 6,42,605 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారని,నేటికీ 87.83% పూర్తి అయిందని, మిగిలిన ఫారాల పంపిణీని వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు.ప్రజల నుంచి అందిన ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి,వాటిలోని వివరాలను ధృవీకరించిన అనంతరం జూలై 31 నాటికి ముసాయిదా ఓటరు జాబితా సిద్ధంచేసి అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామనిఅన్నారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలను,బి ఎల్ వో లు పంపిణీ ప్రక్రియలో వహిస్తున్న నిర్లక్ష్యాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.పోలింగ్ కేంద్రాల మార్పులు, బీఎల్ఓల పనితీరు,ఫారాల పంపిణీ, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.వాటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్,సమస్యలన్నింటినీ పరిశీలించి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇన్‌చార్జి అరుణారెడ్డి,ఆర్డీవో అర్చన, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్,సంబంధిత ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊర్కొండపేట పర్యటనలో అధికారులు అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవు



**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా అదనపు**

**కల్వకుర్తి జులై 2 (ప్రజా జ్యోతి):**

ఈ నెల 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊర్కొండపేట పర్యటనలో అధికారులు అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. గురువారం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఊరుకొండ పేటకుఈ నెల 4న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారు. ప్రసిద్ధ అభయాంజయనేయ స్వామి దేవాలయాన్ని దర్శించి, స్వామీ దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించనున్నారు. ముఖ్య మంత్రి రాకను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సబంధిత అధికారులతో కలిసి దేవాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, దేవాలయ ప్రాంగణం భద్రత, ముఖ్యమంత్రి భోజనం ఏర్పాట్ల గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, దర్శనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా దేవాలయ చైర్మన్, అర్చకులకు సూచనలు చేయడం జరిగింది. అనంతరం..ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసి సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించారు.ముఖ్యమంత్రి పర్యటనలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి చిన్న అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా పరిగనించి ఎలాంటి లోతుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, అరుణ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

